విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

కాలనీల నిర్మాణం వేగవంతం చేయండి: డిఎల్‌పిఓ

విశాలాంధ్ర -పరికుంటపాడు: మండల కేంద్రంలోని ఉపాధి హామీ కార్యాలయం లో జగనన్న కాలనీలపై డిఎల్‌పిఓ పి పద్మజ సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధి లో మంజూరైన 1150 జగనన్న కాలనీల్లో నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆమె సూచించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వెల్ఫేర్లు ,పంచాయతీ అధికారులు పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు అవ గాహన కల్పించి కాలనీల నిర్మాణం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె అన్నా రు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం , ప్రభుత్వ ఆశయాలకు అను గుణంగా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో, ఎంపీపీ, పలువురు అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయాల తనిఖీ

విశాలాంధ్ర-బిట్రగుంట:జిల్లాలో జరుగుతున్న జగనన్న సురక్ష యోజన కార్యక్రమంలో భాగం గా మంగళవారం బోగోలు మండలం లోని విశ్వనాథరా వుపేట, బోగోలు గ్రామ సచివాలయాలను నియోజ క వర్గం ప్రత్యేక అధికారి జిల్లా నీటియాజమాన్య సంస్థ పథకం సంచాలకుడు డి. వెంకట్రావు ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం కావలి డివిజన్ లెవెల్ పంచాయతీ అధికారి ఎస్. కనకదుర్గ భవానితో కలిసి సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ఆరోగ్య కార్యకర్తలతో సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష యోజన పథకం ద్వారా ప్రజలకు బహుళ ప్రయోజనాలు కలుగు తాయని ఆధార్ నమోదు జనన ధ్రువీకరణ పత్రాలు లాంటి దీర్ఘకాలిక సమస్యలు ఎలాంటి ఖర్చు లేకుండా సత్వరం పరిష్కార మవుతాయన్నారు. సచివాలయ సిబ్బంది, వాలంటరీలు ఈ కార్యక్రమం వల్ల జరిగే ప్రయోజనాలను ప్రజల్లోకి ఉద్యమం తీసుకుని వెళ్లి విజయవంతం చేయాలన్నారు. జూలై నుండి మండల తహశీల్దా ర్, ఎంపీడీవో బృందాలుగా ఏర్పడి కార్యక్రమాన్ని ముందు కు తీసు కువెళతా రన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుబ్బారావు, విఆర్‌వో కిరణ్, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య కార్య కర్తలు, వాలంటీర్లు, పాల్గొన్నారు.

కెవి సుబ్బారెడ్డి బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: కందుకూరు మండలం అదనపు విద్యాశాఖ అధికా రి గా కెవి సుబ్బారెడ్డి మంగ ళ వారం బాధ్య తలు స్వీకరిం చారు. వీరిని ఎస్టీయూ మండ ల శాఖ నాయ కు లు ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ పాతకమూరి కృష్ణయ్య, కందు కూర్ జోన్ కన్వీనర్ గద్దల గుంట వెంకటేశ్వర్లు, కందుకూరు మండలం అధ్యక్ష కార్య దర్శులు గల్లా వెంకట్రావు, ఎస్‌కె ఆరిఫ్, మండల శాఖ నాయకులు ఎన్. మాల కొండయ్య ఎస్‌కె సనాఉల్లా, జి. శ్రీనివాసు లు, యు సుబ్రహ్మణ్యం పాల్గొని శుభాకాంక్షలు తెలిపి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.

మున్సిపల్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఎన్నిక

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు కార్పొరేషన్ మున్సిపల్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసి యేషన్ నూతన కార్య వర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షు డిగా పరుచూరి శీనయ్య (ఎమ్మార్ శీను), ప్రధాన కార్యదర్శి గా హేమయతుల్లా (మేనేజర్) ఎన్నికయ్యారు. గౌరవా ధ్యక్షుడిగా హుమయూన్, కన్వీనర్లుగా కృష్ణ కిషోర్, సునీల్ ఎన్నిక య్యారు. నూతన కార్యవర్గ సభ్యులంతా మంగళవారం డిసి చెన్నుడు, ఏ డీ సీలను మర్యాదపూర్వకంగా కలిశారు. మిగతా విభాగాలు తిరిగి తమకు ఓట్లు వేసి గెలిపించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

అధిక ఫీజుల వసూళ్ల పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: జిల్లాలోని పలు కార్పొరేట్ విద్యా సంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపిస్తూ, ఏబీవీపీ నాయకులు మంగళవారం డీఈవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ విద్య సంస్థల యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలని నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ పలు కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యం అధిక ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. తల్లి దండ్రులను మభ్యిపెట్టి లక్షల ఫీజుల దందాను యాజమాన్యాలు దోచు కుంటున్నారని ఆరోపించారు. గుర్తింపు లేని పాఠశాలలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యను వ్యాపారంగా చేసుకుని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న, కార్పొరేట్ పాఠశాలల పై విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం డీఈవో కార్యాలయ గేటుకు వినతి పత్రాన్ని ఉంచారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి యశ్వంత్, నగర సహాయ కార్యదర్శులు నరసింహ, సాయి, చందు, రాహుల్ పాల్గొన్నారు.

'జగనన్నకు చెబుతాం' అర్జీలపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జగనన్నకి చెబుదాం అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి, అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కార మార్గం చూపించాలని జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ వీసీ హాలు నుంచి జగనన్నకు చెబుదాం, ఓడిఎఫ్ లక్ష్యాల సాధన, స్వమిత్వ పురోగతిపై ఎంపీడీవోలు, ఈఓపిఆర్డీలు, పంచాయతీ కార్యదర్శులు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజల అందిస్తున్న అర్జీలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్జీదారుడితో స్వయంగా మాట్లాడి సంతృప్తికరంగా పరిష్కరించాలన్నారు. గ్రామా ల్లో వాటర్ ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రపరచాలని, లీకేజీలు లేకుండా స్వచ్ఛమైన తాగునీరు అందించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అలాగే సచివాలయాల్లో నీటిని తనిఖీ చేసే పరికరాలు అందుబాటులో ఉన్నాయని, వీటిని ఉపయోగించి నీటిని తనిఖీ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలను కలిసి తాగునీటి సరఫరా పై వారి అభిప్రాయాలు తెలుసుకోవాలన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా ఎస్ డబ్ల్యూ పిసి షెడ్లను వినియోగంలోకి తేవాలని, స్థలాల సమస్య ఉన్నచోట ప్రత్యామ్నాయ స్థలాలు చూసి షెడ్లను ఏర్పాటు చేయాలన్నారు. స్వమిత్వ కార్యక్రమం అమలుపై ఈఓపిఆర్డీలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తొలుత జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం అర్జీల్లో మూడు, ఏడు రోజుల్లో పరిష్కరించాల్సిన అర్జీలను త్వరగా పరిష్కరించాలన్నారు. ప్రతి మంగళ, గురువారాల్లో పంచాయతీ అధికారులు గ్రామాల్లో పర్యటించి, గుర్తించిన సమస్యలను పరిష్కరించాలని, నీటి పైపుల లీకేజీ, చెత్త సేకరణ మొదలైన కార్యక్రమాలను పర్యవేక్షించాలన్నారు. స్వమిత్వ కార్యక్రమంలో భాగంగా 33 గ్రామాల్లో ఫైనల్ ఆర్‌వోఆర్ పూర్తయిందని, ఈ గ్రామాల్లో ఈ కేవైసీ పూర్తిచేయాలని సూచించారు. గ్రామాల్లో క్లాప్ మిత్రల హాజరును క్రమం తప్పకుండా

ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఆర్డబ్ల్యూ ఎస్ ఎస్ఈ రంగవరప్రసాద్, డిప్యూటీ కలెక్టర్ మహేష్, ట్రైనీ డిపిఓ సౌజన్య పాల్గొన్నారు.

ఆలస్యమైనందుకు ఎండలో నిలబెట్టి శిక్ష

నెల్లూరు నగరపాలక సంస్థ ఎంహెచ్‌ఓ నిర్వాకం

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: సమావేశానికి ఆలస్యంగా హాజరయ్యారని పలువురు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలను ఎండలో నిలబెట్టి శిక్ష విధించాడు. ఈ సంఘటన నెల్లూరు నగరపాలక సంస్థలో మంగళవారం చోటుచేసుకుంది. ఎంహెచ్ఓ వెంకటరమణయ్య శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఉదయం 11:30 గంటలకు అందరూ సమావేశానికి రావాలని సానిటరీ ఇన్‌స్పెక్టర్లకు, కార్యదర్శులకు సమాచారం పంపారు. వారిలో కొంతమంది సమావేశానికి 10 నిమిషాలు 15 నిమిషాలు ఆలస్యంగా వెళ్లారు. ఆలస్యమైనందుకు ఎంహెచ్ఓ సార్ కి కోపం వచ్చింది. ఆలస్యంగా వచ్చిన అందరు బయటికి వెళ్లాలని మొహమాటం లేకుండా బయటకు పంపించేశారు. వారంతా సమావేశం జరుగుతున్న హాలు బయట ఎండలో ఉండాల్సి వచ్చింది. కొంతమంది ఎండ దెబ్బకు తాళ లేక పార్కింగ్ లో, కార్పొరేషన్ ఆవరణలోని చెట్ల కింద ఉండిపో యారు. కొంతమంది సీనియర్ శానిటరీ ఇన్‌స్పెక్టర్లను కూడా ఆయన బయటకు పంపి ఎండలో నిలబెట్టడం విశేషం.

పని ఒత్తిడితోనే ఆలస్యం

వాస్తవంగా శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీల విధులు ఉదయం ఐదున్నర నుంచే ప్రారంభమవుతాయి. పైగా స్పందన ఫిర్యాదులు పరిష్కారం అదనపు భారం. వీధుల్లో చెత్తను శుభ్రం చేయించడం, కాలువల్లో పూడికలు తీయించడం పారిశుద్ధ్య కార్యక్రమాల పర్యవేక్షణ అంతా శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలే చేయాలి. దాంతో సమావేశాలు అంటే 10, 15 నిమిషాలు ఆలస్యం అవుతుంటాయి. చిన్న చిన్న కారణాలతో శానిటరీ ఇన్‌స్పెక్టర్లను, కార్యదర్శులను అవమానించడం ఎంహెచ్ఓ కి అలవాటుగా మారింది. ఇలా ఉండగా సుమారు 40 మంది శానిటరీ కార్యదర్శులకు మెమోలు జారీ చేశారని తెలిసింది. సమావేశం నుంచి బయటికి పంపించి సమావేశానికి ఎందుకు రాలేదంటూ మిమ్ములు జారీ చేయడం విశేషం.

దుశ్శాసన పర్వాన్ని తలపించేలా మహిళపై పైశాచిక దాడి

- నిందితుడిపై కాల్ మనీ కేసును నమోదు చేయాలి
- బాధితురాలిని పరామర్శించిన వామపక్షాలు, కాంగ్రెస్ నేతలు

విశాలాంధ్ర - కావలి : పట్టణంలో దుశ్శాసన పర్వాన్ని తలపించేలా ఒక ఒంటరి మహిళపై పైశాచికంగా దాడి చేసి వివస్త్రను చేసి రోడ్డు వెంట పరుగెత్తించి కొట్టిన చోటా వైసిపి నాయకుడిని కఠినంగా శిక్షించాలని వామపక్ష, కాంగ్రెస్ పార్టీల నాయకులు మంగళవారం డిమాండ్ చేసారు. వైసిపీచోటా నాయకుడి దాడిలో గాయపడి ఆసుపత్రి లో చికిత్స పొందు తున్న బాధితురాలిని వామపక్ష, కాంగ్రెస్ పార్టీల నాయకులు పరామర్శించి, అండగా ఉంటామని తెలియచేసారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఒంటరి మహిళ పై అత్యంత అమానుషం గా దాడి చేసిన నిందితులపై కాల్ మనీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేసారు. అంతే కాకుండా నిందితుడి ఇతర వడ్డీ వ్యాపారాలపై, స్థలాలు ఆక్రమించి షాప్ లకు అద్దెలకు ఇస్తున్న వాటిపై కూడా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కావలి పట్టణంలో సుమారు 3,500 చిరు వ్యాపారుల నుండి అధిక మొత్తం లో వసూళ్ళు చేసి మున్సిపాల్టికి మాత్రం నామమాత్రపు సొమ్ము చెల్లిస్తున్నారని అన్నారు. ఇలా అక్రమంగా, దౌర్జన్యం గా ప్రజల ముక్కు పిండి వసూళ్లు చేసిన డబ్బులు ముసునూరు గడీ కి పంపుతున్నారని అన్నారు. వైసిపీ చోట నాయకుల చర్యలు పూర్వపు నిజాం కాలం నాటి రజాకార్ల దురాగతాలను గుర్తుకు తెస్తున్నాయని అన్నారు. సహజవనరులను దోపిడీ చేసి వేల కోట్లు నిజాం దొర గడీ కి తరలించిన చందంగా నేడు ముసునూరు గడీ కి పంపుతున్నారని అన్నారు. నాడు నిజాం కు ఒక రజాకార్ ఉంటే నేడు ముసునూరు దొరకు పదుల సంఖ్యలో రజాకార్లు ఉన్నారని, వారు సహజ వనరులను కొల్లగొట్టి, అడ్డు వచ్చిన వారి పై అక్రమ కేసులు పెడుతూ, దాడులు చేస్తూ, అధిక వడ్డీలతో ప్రజలను దోపిడీ చేస్తూ ముసునూరు గడీ కి వేలకోట్లు చేరవేస్తున్నారని అన్నారు. సహజవనరుల దోపిడీ చేస్తున్న, అధికార పార్టీ ఎమ్మెల్యే నుండి,ఆ ఎమ్మెల్యే అండతో రెచ్చిపోయి ప్రజల పై వైసిపి చోటా నాయకుల చేస్తున్న ఆగాయిత్యాల నుండి కావలి ని రక్షించుకుందాం అని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కే.నరసిం హులు, కాంగ్రెస్ట్ కావలి ఇన్చార్జి చింతాల వెంకట్రావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ జిల్లా కార్యదర్శి కరవది భాస్కర్, సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు పి మహేష్, సిఐటియు నాయకులు కృష్ణ తదితరులు బాధితురాలిని పరామర్శించారు.

ప్రజల జీవితాలలో ఆరోగ్య వెలుగులు వెలగాలి

విశాలాంధ్ర - కావలి: ప్రజల జీవితాలలో ఆరో గ్య వెలుగులు వెలగాలని నారాయణ హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. అందరికీ ఆరోగ్యం అదే నారాయణ ధ్యేయం అనే నినాదం తో కావలి రూరల్ మండలం రామచంద్రాపురం లోని ఎంపీపీ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నారాయణ హాస్పిటల్, ది పూర్ పీపుల్స్ వాలంటరీ ఆర్గనైజేషన్ సంయుక్తంగా మెగా ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరంలో నారాయణ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి, డాక్టర్ సాయి తేజ, డాక్టర్ అభిషేక్ పాల్గొని రోగులను పరీక్షించారు. ఈ శిబిరంలో సంస్థ అధ్యక్షులు డాక్టర్ చేవూరు చిన్న మాట్లాడుతూ గత 2001 నుండి మా సంస్థ ద్వారా పేద ప్రజలకు విద్య, వైద్య సేవలు, బాల్య కార్మికుల నిర్మూలన పై అవగాహన, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా మహిళలకు ఉపాధి కల్పిస్తూ పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలు మన్ననలు పొందుతున్నామని,పేద ప్రజలకు సేవే ధ్యేయంగా మా సంస్థ పనిచేస్తుందని అన్నారు. ఎలాంటి ధనాపేక్ష లేకుండా పేద ప్రజల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తు న్నామన్నారు. డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నారాయ ణ హాస్పిటల్ ఆరోగ్యమస్తు పథకం ద్వారా కొన్ని వేల మందికి వైద్యం అందిస్తున్నామని, ప్రజల జీవి తా లలో ఆరోగ్య వెలుగులు నింపుతూ ఎవరికీ సాధ్యం కానీ వైద్యాన్ని అంది స్తు న్నామని ఆయన అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు అక్కిలిగుంట సుధాకర్ మాట్లాడుతూ ప్రజల వద్దకే కార్పొరేట్ వైద్యం వచ్చిందని, ఈ వైద్యాన్ని అవకాశంగా తీసుకొని అందరూ ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ వైద్య శిబిరంలో గోపిశెట్టి శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటోన్న ప్రజల కోసం డాక్టర్ చేవూరుచిన్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని, పేదలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ వైద్య శిబిరంలో సర్వేపల్లి సుధాకర్, మొగిలి సుధాకర్, కావలి వెంకట్, హాస్పిటల్ పీఆర్‌ఓ హర్ష, మహేష్ కుమార్ పాల్గొన్నారు.

దేవాలయ భూములు స్వాహా: వైసీపీ

విశాలాంధ్ర-ముత్తుకూరు: గ్రామంలోని సీతారాముల ఆలయ ధూప, దీప, నైవేద్యం కింద దాతలు ఇచ్చిన ఆరు ఎకరాలలో మూడు ఎకరాలను దమ్మాయిపాలెం టిడిపి నాయకుడు పడాల నర్సారెడ్డి తన భార్య పేరు మీద రిజిస్టర్ చేయించుకున్నారని దువ్వూరు వారి పాలెం వైసీపీ నాయకులు దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, దువ్వూరు భాస్కర్ రెడ్డి లు ఆరోపించారు. మంగళవారం దమ్మాయిపాలెం వైసీపీ నాయకుడు పాముల శ్రీనివాసులు నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ నరసారెడ్డి ప్రభుత్వ భూమి 60 సెంట్లు ఉండగా 30 సెంట్లు మాత్రమే స్మశానం ఏర్పాటు చేశామని మిగిలిన 30 సెంట్లు తానే అనుభవిస్తున్నాడని తెలిపారు. శ్మశానం వద్ద భూములకు సాగునీటి కాలువ ఏర్పాటు చేయాలని చెప్పడం విచారక రమన్నారు రోడ్డు పక్కనే కాలువ ఉంటే తవ్వించుకోవచ్చని ఆయన తెలిపారు. రామాపురం వద్ద కల్వర్టును తవ్వి తూములు వేసుకోమని తామే రైతులకు తూములను సైతం తెచ్చి ఇచ్చామని అయితే దానిని రైతులు వేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. హై స్కూల్ కు తన తండ్రి ఆదిశేషారెడ్డి పేరు పెట్టాలని 96 లోని భూములు ఇచ్చినవారు తీర్మానం చేసి జిల్లా పరిషత్ కు ఆమోదం కోసం పంపడం జరిగిందని ఆయన గుర్తు ఆ పత్రాలను కూడా అలాగే హై

స్కూల్ కు చెందిన ఐదు ఎకరాల భూములు సర్వే చేయంగా అందులో 70 సెంట్లు తక్కువ వచ్చినందున అదే సెంబర్ లో ఉన్న భూమిలో మిగిలిన భూమిని తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.అలాగే జగనన్న సమగ్ర భూ సర్వే రాళ్లను తాను తొలగించినట్టు తనపై చేసిన ఆరోపణలు వాస్తవం లేదని వాస్తవానికి నరసారెడ్డి పొలంలోని ఆ రాయి వేయడం జరిగిందని దాన్ని అతను తొలగించాడని ఆయన తెలిపారు. అనంతరం పాముల సీనయ్య మాట్లాడుతూ మత్స్య కార్యతర ప్యాకేజీ గ్రామంలో కొందరికి రావాల్సిన విషయం వాస్తవమేనని అయితే అందులో ఎక్కువ మంది వైసిపి కి చెందిన వారే ఉన్నారని త్వరలో అందరికీ వస్తాయని ఆయన తెలిపారు. అలాగే గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో మంత్రి సహకారంతో తాము ఇప్పటికే గ్రామంలో మౌలిక వసతులు అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఇంకా ఏమైనా వసతులు కావాలంటే తమ దృష్టికి తీసుకుని వస్తే వెంటనే పనులను కూడా చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, దువ్వూరు రామనాథరెడ్డి, మురళి, మూగ లక్ష్మయ్య, మూగ రామయ్య, వేణు యాదవ్, రమణయ్య యాదవ్, తానే సుధాకర్, శీను, శేషు పాల్గొన్నారు.

గ్రామ సభ దరఖాస్తును నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రెవెన్యూ సమస్య లపై గ్రామ సభలోవచ్చేప్రతి దరఖాస్తు ల ను రిజిస్టర్ చేసి నిర్దేశించిన గడువులోగా పరిష్క రించేలా శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్, రెవెన్యూ అధి కా రులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని ఎస్.ఆర్. శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్ హరి నారాయ ణన్ వీడియో కన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహశీల్దార్లతో సమా వేశమై జిల్లాలో జరుగుతున్న రీసర్వే అమలు తీరు, పురోగతి, మ్యుటేషన్, స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీల పరిష్కార పురోగతి, చుక్కల భూముల, అసైన్మెంట్ భూముల ప్రతిపాదనలు తదితర రెవెన్యూ అంశాలపై మండలాల వారిగా సమీక్షిం చి పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ రెవెన్యూ సమస్యలపై గ్రామ సభలో వచ్చే ప్రతి దరఖాస్తును రిజిస్టర్ చేసి సత్వరం పరిశీలించి నిర్దేశించిన గడువులోగా పరిష్క రించి ప్రజలకు సత్వరం న్యాయం జరిగేలా రెవెన్యూ అధికారులు దృష్టి సారించాలన్నారు. జిల్లాలో చేపడుతున్న రీ సర్వే ప్రక్రియ మొదలైనప్పటి నుండి భూ హక్కు పత్రం ఇచ్చేవరకు ప్రతి స్టేజీలో ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పాటిస్తూ పకడ్బందీగా, శాస్త్రీ యంగా, ప్రణాళికాబద్ధంగా, పారదర్శ కంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్దేశిం చిన గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ లోని ఎస్.ఆర్. శంకరన్ హాల్ నుండి జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఎడి హనుమాన్ ప్రసాద్, ఏఓ షఫీ మాలిక్, కలెక్టరేట్ సిబ్బంది,ఆర్.డి.ఓ కార్యాలయాల నుండి జేసీ ఆర్. కూర్మనాథ్ పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి

- వామపక్ష పార్టీల నాయకుల డిమాండ్

విశాలాంధ్ర - కావలి :పెరిగిన కరెంటు చార్జీలను వెంటనే తగ్గించాలని వామ పక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. మంగళ వారం స్థానిక సిపిఎం కార్యాల యంలో పసుపులేటి పెంచలయ్య అధ్యక్ష తన వామపక్ష పార్టీల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ నాయ కులు కే నరసింహారావు, సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచల య్య, సిపిఐ ఎంఎల్ నాయకులు కే లక్ష్మిరెడ్డి, సిపిఐఎంఎల్ (న్యూడెమొక్రసీ) నాయకులు కరవది భాస్కర్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు పి. మహేష్, సిఐటియు నాయకులు వై కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వామపక్ష పార్టీ నాయ కులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో రాష్ట్ర ప్రభుత్వం నడుస్తుం దని అందుకు కేంద్ర ప్రభుత్వం తీసు కొని వచ్చిన కరెంటు చార్జీల పెంపు విధా నాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడమే నిదర్శనం అని అన్నా రు. కరెంటు చార్జీలు, ట్రూ అప్ సర్దుబాటు చార్జీలు, అనేక రకాలుగా యూజర్ చార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారాన్ని మన రాష్ట్ర ప్రభు త్వం మోపుతోందని, ఇప్పటికే అనేక రకాల నిత్యావసర వస్తువులు, కరెంటు చార్జీలు పెరిగి ఉన్నాయని, ప్రజలు ఇప్పటికే అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం ప్రజల గోడు పట్టించుకోవట్లేదని విమ ర్శిం చారు. మళ్లీ ఇప్పుడు స్మార్ట్ మీటర్ల విధానం తీసుకుని వచ్చి ప్రజల దగ్గర నుండి వేలాది రూపాయలు గుంజి ఖజానా నింపుకోవాలని చూస్తుందని, ఇది అదానికి ఆదాయం చేకూర్చ టమేనని అన్నారు. పెంచిన కరెంటు సర్దుబాటు చార్జీలను వెంటనే రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు బిగించే విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. చార్జీలు తగ్గించేంత వరకు దశల వారి పోరాటాన్ని కొనసాగి స్తామని హెచ్చరించారు. ఈ పోరా టంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే దివి శివరాం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -కందుకూరు రూరల్: టిడిపి సీనియర్ నాయకు లు, కందుకూరు మా జీ శాసన సభ్యులు రాష్ట్ర, అటవీ అభివృద్ధి కార్పొరేషన్ మాజీ చైర్మన్, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్య దర్శి డాక్టర్ దివి శివరాం పుట్టినరోజు వేడుకలను కందుకూరు లోని వారి స్వగృ హంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో శివరాం కేక్ కట్ చేశారు. అనంతరం నియోజ కవర్గంలోని అన్ని మండలాల నుంచి వచ్చిన తెలుగు తమ్ముళ్లు, అభిమానులు శివరాంకి హృ దయ పూర్వక పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలిపారు. శాలు వాలతో సత్క రిస్తూ, బొకేలు అందజేసి తమ అభిమానాన్ని చాటు కున్నారు. నియోజకవర్గ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వర రావు హాజరై శివరాంకి శు భాకాంక్షలు తెలిపారు. శివరాం మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని, నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షిం చారు. పట్టణ అధ్యక్షు లు దామా మల్లేశ్వరరావు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాల్ రావు, కందుకూరు మండలం పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం సహా పలువురు రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజ రయ్యారు.

విద్యుత్ స్తంభాలను పరిశీలించిన ఏఈ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని పవిత్రపుణ్య క్షేత్రం అయిన మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కింద నుంచి కొండమీదకు మెట్ల మార్గాన్ని ఆధునీ కరణ లో భాగంగా నూతన మెట్ల మార్గాన్ని నిర్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో వలేటివారిపాలెం విద్యుత్ శాఖ ఏఈ మధుబాబు ఆధ్వర్యంలో ఎండోమెంట్ ఏఈ మురళితో కలిసి మెట్ల మార్గంలో పాత విద్యుత్ స్తంభాలను తొలగించి నూతన విద్యు త్ స్తంభాల ను వేసేందుకు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సిబ్బంది, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలపై పరిష్కారంపై ప్రత్యేక కార్యాచరణ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో రెవెన్యూ సమస్యల పరిష్కారంపై రెవెన్యూ అధికారులు ప్రతి సమస్యను నమోదు చేసి ప్రత్యేక కార్యాచరణ ద్వారా పరిష్కరించేలా అందరం కృషి చేద్దామని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నెల్లూరులోని మేకపాటి క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు ఆర్డీఓ ఎస్ కరుణకుమారి, నియోజకవర్గంలోని అన్ని మండలాల తహశీల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సచివాలయం పరిధిలోని రెవెన్యూ అధికారులను ప్రతి ఇంటికి వెళ్లి జాబితాలను సిద్ధం చేసి అందించాలని సూచించారు. ముందు ఒక గ్రామానికి సంబంధించి జాబితాను సిద్ధం చేసి అధికారులుఎమ్మెల్యేకు చూపడంతో మండలం వారిగా సమస్యలను ఇదే ప్రకారం నమోదు చేయాలన్నారు.తయారైన జాబితా లతో ప్రతి సమస్యను పరిష్కరించేలా షెడ్యూల్ తయారుచేసుకుని ప్రతి గ్రామంలో రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేద్దామని, దీని ద్వారా సమస్యలను చాలా వరకు పరిష్కారమవుతాయని వివరించారు.అదే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ నెల 23 నుండి ప్రారంభిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంపై గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాలని, జగన్న సురక్షపై కార్యక్రమ నిర్వహణపై షెడ్యూల్ సిద్ధం చేసుకుని అధికారులతో పాటు ప్రజాప్రతి నిధులను, నాయకులతోకలసి కార్యక్రమాన్నినిర్వహించాలన్నారు.నియోజకవర్గంలోని సంగం, ఏఎస్ పేట, చేజర్ల మండలకేంద్రాల్లో బస్టాండు నిర్మాణాలు చేపట్టేందుకు అవసరమైన స్థల సేకరణ చేయాలని ఆయా మండలాల రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. ప్రజలకు ఉపయోగపడేలా ఈ నిర్మాణాలు చేపడుతామని వివరించారు. మున్సిపల్ పరిధిలోని ఎంజీఆర్ ఫౌండేషన్ స్వంత నిధులతో నిర్మించిన మున్సిపల్ బస్టాండ్ నిర్మాణం ఈ నెల 23న ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. అందరూ హాజరుకావాలని కోరారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఈ నెల 24వ తేది నిర్వహించే జాబ్ మేళా గురించి అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల సహకారంతో విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు.

కాకర్ల ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ పెళ్లి కానుక

విశాలాంధ్ర- నెల్లూరు: కొండాపురం మండలం తూర్పు య ర్రబల్లిగ్రామ పంచాయతీ మన్నంవారిపల్లి కాకర్ల ట్రస్ట్ ఆధ్వర్యంలో పెళ్లి కానుకను గ్రామంలో షేక్ ఖాదర్ బాషా కుమార్తె నూర్- చష్మి కి ఉదయగిరి నియోజకవర్గ టిడిపి నాయకులు కాకర్ల సురేష్ తరుపున పెళ్లి కానుకగా రూ. పదివేలును గ్రామ పార్టీ అధ్యక్షులు మండవ కొండల రావు, ప్రధాన కార్యదర్శి మోదేపల్లి కొండలరావు అందించారు. ఈ కార్యక్రమంలో వేముల బాలకృష్ణ ,మోదేపల్లి శ్రీకాంత్ , వినయ్ కుమార్ ,అజయ్ కుమార్, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యసనాలకు బానిసై దొంగతనాలు

విశాలాంధ్ర-ముత్తుకూరు : వ్యసనాలకు బానిసై దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరినీ అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు నెల్లూరు రూరల్ డిఎస్పి వీరాంజనేయరెడ్డి తెలిపారు. మంగళవారం ముత్తుకూరు పోలీస్ స్టేషన్లో కృష్ణపట్నం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వేమారెడ్డి,స్థానిక ఎస్సై శివకృష్ణారెడ్డి లతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ నెల్లూరు బోడి గాడి తోట కు చెందిన పాత నేరస్తుడు మిథూరు సునీల్ అంతర్ జిల్లా దొంగతనాలకు పాల్పడి సుమారు 45 కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని ఆయన తెలిపారు. జిల్లాలోని నవాబుపేట, నెల్లూరు రూరల్, వేదయపాలెం, కోవూరు, గూడూరు టౌన్, సంతపేట, కొడవలూరు పోలీస్ స్టేషన్ లతోపాటు, కడప జిల్లా బద్వేల్, చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి, గుంటూరు, రాజమండ్రి లలో పలు దొంగతనాలకు పాల్పడ్డాడన్నారు. తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తించి తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న నగలు డబ్బులు దొంగిలించేవాడు అన్నారు. ముత్తుకూరులోని శాంతినగర్ లో ఓ ఇంటిలో ఉన్న వెండి సామాన్లు, మధురానగర్ లో ఇంట్లో ఉన్న బంగారు నగలను, మల్లూరు లోని ఓ ఇంటి వారు గొలగమూడి దర్శనానికి వెళ్ళగా వాళ్ళ ఇంట్లో బంగారు నగలను దొంగి లించాడని తెలిపారు. నెల్లూరు రూరల్ మండలంలోని నారాయణరెడ్డి పేట ఇంటి ముందు ఉంచిన బైకును కూడా దొంగిలించాడని తెలిపారు. ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన పోలీసులు నిందితుల నుండి 27.5 సవర్ల బంగారం, రెండు కిలోల వెండి సామాగ్రి, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసు కున్నామని వారు తెలిపారు. నెల్లూరు జాఫర్ సాహెబ్ కాలువ కట్ట బోడి గాడి తోటకు చెందిన దేవరపల్లి సురేష్ కూడా సునీల్తో కలిసి దొంగతనాలకు పాల్పడ్డాడని దీంతో ఇద్దరిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు వారు తెలిపారు. ఇళ్లకు తాళాలు వేసి రోజులు తరబడి ఇతర పనుల మీద వెళ్లేవారు ముందుగా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈ కేసులో సహకరించిన పోలీసులు పెంచలయ్య, సుధాకర్, శ్రీనివాసులు, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, నాగార్జున, సుమన్, పెంచలయ్యలను రూరల్ డిఎస్పి రివార్డులు అందించి అభినందించారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పలకలు పంపిణీ

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: పుట్టినరోజు సందర్భంగా పేద విద్యార్థులకు సేవ చేయడం సంతోషకరం ఎంఈఓ నాయక్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పుట్టినరోజు సేవా కార్యక్రమం చేయడం శుభ పరిణామమని ఎంఈఓ సుబ్బారెడ్డి అన్నారు. కందుకూరు జనార్ధన కాలనీ లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో మంగళవారం ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయురాలు జి. రామలక్ష్మమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వాసవి క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ కోట వెంకటేశ్వర్లు, విజయలక్ష్మిల కుమార్తె గీతిక సహస్ర పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలోని పేద విద్యార్థుల మధ్య పుట్టినరోజు జరుపుకొని, వారికి నోటు పుస్తకాలు, పలకలు, పెన్నులు, జామెంట్రీ బాక్సులు కందుకూరు ఎంఈఓ లు వెంకటేశ్వర నాయక్, సుబ్బా రెడ్డి చేతుల మీదగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయురాలు జి రామలక్ష్మమ్మ మాట్లాడుతూ గుర్రం అల్లూరయ్య, చక్కా వెంకట కేశవరావుని అడిగిన వెంటనే వాసవి క్లబ్స్ వారిచే పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించిన వారికి, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఈఓ లకు ఆమె ధన్య వాదాలు తెలిపారు. ఎంఈఓ వెంకటేశ్వర నాయక్ మాట్లాడుతూ ఇలాంటి ఎస్టి పేద విద్యార్థులకు సేవ చేయటం నిజమైన సేవ అని అన్నారు. వాసవి క్లబ్ సేవలు ఎనలేనివి అని అన్నారు. పేద విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన యూనిఫాం ను కుట్టించమని వాసవి క్లబ్ సభ్యులను అడిగిన వెంటనే అంగీకరించి నందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఎంఈఓ సుబ్బారెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు సేవలందించడం, ఇలాంటి పేద విద్యార్థులు ఉండే పాఠశాలను ఎంచు కొని వారి మధ్య పుట్టినరోజు చేసుకుని, వారికి సేవ చేసుకోవటం పదిమందికి స్ఫూర్తినిచ్చే కార్యక్రమం అని అన్నారు. ఆర్యవైశ్యులెప్పుడూ సేవలో ముందు ఉంటారన్నారు. ఇలాంటి సేవలందిస్తున్న వాసవి క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి పేద విద్యార్థులకు వాసవి క్లబ్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని వాసవి క్లబ్ సభ్యులు తెలిపారు. ఎంఈఓ లను, దాత కోట వెంకటేశ్వర్లు దంపతులను, గుర్రం అల్లూర య్యను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీం ఇంచార్జ్ చీరెళ్ల సోమశేఖర్, వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవ రావు, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కోట నరసింహం, మాజీ అధ్యక్షు లు గుర్రం అల్లూరయ్య, రీజన్ చైర్మన్ గుర్రం మంజుల, కోశాధికారి చిన్ని శివ, వాసవి మహిళా క్లబ్ అధ్యక్షురాలు కే నటరాజకుమారి, ప్రధాన కార్యదర్శినారాయణ సుకన్య, కోశాధికారి పేరు లలిత, పాఠశాల ఉపాధ్యా యినులు టి శాంత కుమారి, బి పద్మజ, గుర్రం రాధిక, సీఆర్పీలు రమణారెడ్డి, శ్రీను విద్యార్థులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులో 22 అర్జీలు

విశాలాంధ్ర - కావలి: నియోజకవర్గంలోని దగదర్తి మండలం ఉలవపాళ్ళ గ్రామంలో మంగళవారం జరిగిన రెవెన్యు సదస్సులో 22 అర్జీలను గ్రామస్తులు రెవెన్యు అధికారులకు అందజేశారు. అడంగల్ లో చేర్చ వలసినది గా 4 స్మశానాలకు సంబంధించి అర్జీను ఈ సదస్సులో అందజేశారు. వాగు ఆక్రమణ తో పొంచి ఉన్న గ్రామ ముంపు, తదితర సమస్యలు, ఇతర భూ సమస్యలపై అధికారులకు వినతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకటేశ్వర్లు, విఆర్వో సీనయ్య, గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

రాపూరులో యువగళం పాదయాత్ర

విశాలాంధ్ర-రాపూరు:రాపూరుటౌన్‌లో మంగళవా రం సాయంత్రం 5గంటలకు రాపూరు సెంటర్ ప్రజలతో పోటెత్తింది. ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు మహిళలు పెద్ద ఎత్తున రోడ్ల పైకి వచ్చారు. యువత, వృద్ధులు తమ సమస్యలను నారా లోకేష్ కు కరెంట్ ఛార్జీలు విపరీతంగా పెంచేశారని, నిత్యా వసర సరుకుల ధరలు విపరీ తంగా పెరిగి పోయాయి. గ్యాస్ ధర పెంచేశారు అంటూ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఆదాయంతో బతకడం కష్టంగా మారిం దంటూ తమ బాధని లోకేష్ వద్ద మహిళలు వ్యక్తం చేశారు. పేద వారిని హింసించి జగన్ ఆనంద పడతాడని,టిడిపి అధికారం లోకి వచ్చిన వెంటనే పన్నుల భారం తగ్గిస్తామని, విద్యుత్ ఛా ర్జీలు తగ్గిస్తామని, మూడు గ్యా స్ సిలిండర్లు ఉచితంగా అంది స్తామని హామీ ఇచ్చారు. యువనేతను కలిసిన రాపూరు గ్రామ దళితులు కలిసి వినతి పత్రం సమర్పించారు.గత ప్రభు త్వంలో మా సంక్షే మం కోసం అమలు చేసిన 27 సంక్షేమ పథ కాలను వైసిపి ప్రభు త్వం రద్దు చేసింది. దీనివల్ల మేం తీవ్రంగా నష్టపోతున్నామని, గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిరు ద్యోగ ఎస్సీ యువత స్వయం ఉపాధికి కార్లు ఇచ్చేవా రు. అం బేద్కర్ విదేశీవిద్య పథకం ద్వా రా పేద విద్యార్థులు విదేశాలకు వెళ్లే చదువుకునే అవకాశం ఉం డేది. దేశంలో డప్పు కళాకారు లకు గత టిడిపి ప్రభుత్వం తొలి సారిగా పెన్షన్ సౌకర్యం కల్పించిందని,జనాభా దామాషా ప్ర కా రం నెల్లూరు జిల్లాలో మాది గలకు ఎమ్మెల్యే సీట్లు కేటా యించాలని, ఎస్సీ వర్గీకరణ చేసి తమకు న్యాయం చేయాలని తెలిపారు. లోకేష్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక 28,147 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించిన దళిత ద్రోహి జగన్ రెడ్డి అని, సంక్షేమ పథకాల మాటునఎస్సీ కార్పొరేషన్ ను పూర్తిగా నిర్వీ ర్యం చేశారని,టిడిపి అధికారం లోకి వచ్చిన వెంటనే జగన్మోహన్ రెడ్డి రద్దుచేసిన 27 ఎస్సీ సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తామని, జనాభా దామాషా ప్రకారం మాదిగలకు రాజకీయ ప్రాధాన్యం కల్పిస్తామని,ఎస్సీ వర్గీకరణ విషయంలో మాదిగల సామాజిక న్యాయానికి కట్టుబ డి ఉంటామన్నారు.

యువగళంలో బండి వేణుగోపాల్ రెడ్డి సందడి

ఎన్టీఆర్ ట్రస్ట్ కు రూ.30 లక్షలు విరాళం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం కొనసాగుతున్న నారా లోకేష్ యువగళం పాదయాత్రలో సోమవారం పెనుబర్తి నుండి నందమూరి తారకరామారావుపై అభిమానంతో లోకేష్ తో కలిసి పాదయాత్రలో బండి వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. నారా లోకేష్‌కి రూ.30 లక్షలు ఎన్టీఆర్ ట్రస్ట్ పేరుపై చెక్కును విరాళం గా అందించారు. బండి వేణుగోపాల్ రెడ్డి రాకతో యువత ఉరకలెత్తింది. లోకేష్‌కు అడుగు అడుగున బ్రహ్మరథం పట్టారు. 131వ రోజుయువగళం పాదయాత్ర దిగ్విజయంగా సాగింది. సోమవారం సాయంత్రం పెనుబర్తి గ్రామ సమీపం నుంచి మొదలైన యువగళం పాదయాత్ర ఓబులాయపల్లి, ఆకిలి వలస, గుండవోలు, ఏపూరు, వేలుగోను జంక్షన్ మీదుగా సాగిన యాత్రలో ప్రముఖ పారిశ్రామిక వేత్త బండి వేణుగోపాల్ రెడ్డి పాద యాత్ర ఆరంభం నుంచి చివరి వరకు లోకేష్ వెంటే నడిచారు.

ప్రివిలేజ్ కార్డు వల్ల లాభం: ఎంపీ ఆదాల

విశాలాంధ్ర- నెల్లూరు: ఎనెల్ ప్రివిలేజ్ కార్డు వల్ల నెల్లూరు ప్రజలకు లాభం చేకూరుతుందని నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఎనల్ ప్రివిలేజ్ కార్డును మంగళవారం ఎనెల్ ఆస్పత్రిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ ఎనెల్ ఆసుపత్రిలో అధునాతన వైద్య పరికరాలు ఉన్నాయని తెలిపారు. వెయ్యి రూపాయలు చెల్లించి ప్రివిలేజ్ కార్డు తీసుకుంటే కుటుంబంలోని నలుగురు సభ్యులకు 10 నుంచి 20 శాతం వరకు రాయితీ లభిస్తుందని అన్నారు. ఆసుపత్రి యజమాని డాక్టర్ నాగేంద్రప్రసాద్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, స్థానిక కార్పొరేటర్ మొయిళ్ల గౌరీ, డాక్టర్ నాగేంద్ర ప్రసాద్, కార్పొరేటర్లు, డివిజన్ ఇన్చార్జులు, వైసీపీ నేతలు, పలువురు పాల్గొన్నారు.

నళినీ కాంత్‌కు సత్కారం

విశాలాంధ్ర - నెల్లూరు సిటీ: శ్రీరామ రాజు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నెల్లూరు బి.వి. నగర్ లోని కార్యాల యంలో చెన్నై నుండి విచ్చేసిన ప్రముఖ సినీ నటులు నళినీ కాంత్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ పేర్నపాటి శ్రీరామరాజు మాట్లాడుతూ తమిళ్, తెలుగు, కన్నడ పలు భాషల్లో సుమారు 120 చిత్రాల్లో నటించిన నళినీ కాంత్ గొప్ప నటుడు, నెల్లూరు లోని ట్రస్టు కార్యాలయానికి రావడం ఎంతో సంతోషం అన్నారు. భవిష్యత్తులో మరెన్నో చిత్రాల్లో నటించాలని కోరారు. ట్రస్టు సెక్రటరి కె.మురళీమోహన్ రాజు మాట్లాడుతూ ఎన్టీ ఆర్, ఎఎన్ఆర్, మోహన్ బాబు, చంద్రమోహన్, చిరంజీవి, సుమన్ లాంటి హీరోలతో నటించిన నళినీ కాంత్ గొప్ప నటుడు అన్నారు. అన్ని చిత్రాల్లో నటించినా అందరితో స్నేహ భావం కలిగిన వ్యక్తిని సత్కరిం చు కోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రంలో ఎస్ఆర్ ఆర్‌రెడ్డి, దండు ధర్మారెడ్డి, ప్రభాకర్, అంకమరాజు, లక్ష్మణ్, రమేష్ రాజు పాల్గొన్నారు.

వెపినాపి అరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూ రు మండలం వేపినాపి ఆరో గ్య కేంద్రం సిబ్బంది సిహెచ్సి వైద్య సిబ్బంది కలిసి పిల్లలకి పరీక్షలు నిర్వహించామని వైద్యాధికారి డాక్టర్ వివి సూర్యధర్మేంద్ర తెలిపా రు. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ మంగళ వారం మండలంలో ఉన్న చిన్న పిల్ల లందరికీ వారిలో పౌష్టి కాహార లోపం ఉన్నవారందరినీ గుర్తించి కొంతమంది పిల్లల్ని ఎన్ఆర్‌సి సెంటర్ కి, కొంతమంది పిల్లల్ని డైస్ సెంటర్ కి రిఫర్ చేశారని 100 మంది పిల్లలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ రాపూరు సూపరింటెండెంటు డాక్టర్ సరస్వతి, డాక్టర్ రాజకుమార్ పీడియాట్రి షన్, వేపినాపి వైద్యాధికారి దా క్టర్ వివి సూర్య ధర్మేంద్ర సిహె చ్‌ఓ,నజీమ్ మునిస సూపరు వైజర్, పార్వతి, మండలంలోని ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిడిపిఓ సునంద, అంగన్‌వాడీ సూపరువైజర్స్ శ్రీదేవి, శారద, సౌజన్య ,లక్ష్మీ ,ఫాతిమా, ధనమ్మ, మండలంలోని అంగన్ వాడీ టీచర్స్ వీరందరి సహకార ప్రోత్సాహంతో పరీక్షలు నిర్వహించారు.

మండల విద్యాశాఖ అధికారులకు సన్మానం

విశాలాంధ్ర- వలేటివారి పాలెం: మండలంలోని వలేటివారిపాలెం మండ ల విద్యాశాఖ అధికారి -1 గా ఉన్న కే. రవికుమార్ మంగళ వారం మండల విద్యా శాఖ అధికారి 2 గా నియ మితులైన ఏ. మల్లికార్జున కి ఎస్‌టియూ మండల అధ్యక్షులు కేపీ జాన్సన్, రాష్ట్ర కార్యదర్శి అశోక్ బాబు, ఉపాధ్యాయ వాణి, జిల్లా కన్వీనర్ నాగిశెట్టి మాల్యాద్రి, , ఎస్‌టియూ నాయకులు పెరుగు శంకరయ్య, కొచ్చర్ల రవి, మాదిరెడ్డి గోపాల్ రెడ్డి ఎస్టీయూ డైరీ తో శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు.

యువగళంను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ను విజయవంతం చేయాలని కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పిలుపు నిచ్చారు. యువగళం పాదయాత్ర వచ్చే నెలలో నెల్లూరు నగర నియోజకవర్గంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి 1,2,3,4 క్లస్టర్ ల ఇంఛార్జి లతో నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ యువనేత నారా లోకేష్ కు ఘన స్వాగతం పలకాలని, రాష్ట్రంలో ఎక్కడా జరగని విధంగా నెల్లూరు నగర నియోజకవర్గంలో పాదయాత్ర జరగాలని పిలుపునిచ్చారు.

మహిళలు ఆర్థిక స్వావలంబనకు రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మహిళల ఆర్థిక స్వావలంబనకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో అర్హత వున్న ప్రతి మహిళ సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన సాధించేలా కృషిచేయాలని కలెక్టర్ యంహరి నారాయణన్, జిల్లా గ్రామీణా భివృద్ధి సంస్థ ఏరియా కో ఆర్డినేటర్స్ ను, ఎపిఎమ్ లను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ హరి నారాయణన్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా గ్రామీణ మహిళల అభ్యున్నతికి అమలు చేస్తున్న కార్యక్రమాల అమలు తీరుపై సంబంధిత ఏరియా కో ఆర్డినేటర్స్,ఎపిఎమ్ లతోవీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిమండలాలవారిగాసమీక్షించారుతొలుత జిల్లా గ్రామీణా భివృద్ధి సంస్థ ద్వారా అమలు జరుగుచున్న స్వయం సహాయక సంఘాల పనితీరు, బ్యాంకు లింకేజి, జగనన్న తోడు, వైఎస్ఆర్ భీమా, వైఎస్ఆర్ చేయూత, స్త్రీ నిధి, జగనన్న పాల వెల్లువ, జగనన్న జీవక్రాంతి, ఉన్నతి, హౌసింగ్ లబ్దిదారులకు రుణాల మంజూరు, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ క్రింద సంఘాల నిర్వహణ తదితర కార్యక్రమాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలు, సాధిం చిన ప్రగతిపై జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పిడి సాంబశివా రెడ్డి సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ, మహిళల ఆర్థిక స్వావలంబనకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకు లింకేజి,వైఎస్ఆర్ ఆసరా, చేయూత, జగనన్న పాల వెల్లువ, జగనన్న జీవక్రాంతి,జగనన్న తోడువంటి ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తోందని,క్షేత్ర స్థాయిలో అర్హత వున్న ప్రతి మహిళ సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన సాధించేలా కృషి చేయాలని ఆదేశించారు. ఏరియా కో ఆర్డినేటర్స్,ఎపిఎమ్ లను ఆదే శిం చారు. జిల్లాలో ఎస్సి., ఎస్టి స్వయం సహాయక సంఘాలపై ప్రత్యేక దృష్టి సారించిసమాజంలో ఎస్సి,ఎస్టి వర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా పనిచేయాల్సిన అవసరం వుందని, అందులో భాగంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అర్హత వున్న ప్రతి ఎస్.సి, ఎస్.టి మహిళను స్వయం సహాయక సంఘాల్లో సభ్యులు చేర్పించి వారి అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. ఈ నెలాఖరులోగా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా లేని ఎస్.సి., ఎస్.టి మహిళలను సభ్యులుగా చేర్పించే ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు సంబంధించి పెండింగ్లో వున్న బుక్ కీపింగ్ ప్రక్రియ నూటికి నూరు శాతం ఈ నెల 25 నాటికి పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. కొన్ని మండలాల్లో స్వయం సహాయక సంఘాల పని తీరును పై కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేస్తూ , ఈ నెలాఖరు నాటికి ప్రతి మండలంలో స్వయం సహాయక సంఘాల పని తీరులో 80 శాతం పైబడి ఏ గ్రేడ్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు లింకేజి 100 శాతం పైబడి లక్ష్యాన్ని సాధించినప్పటికినీ, ఎస్.సి., ఎస్.టి గ్రూపుల బ్యాంకు లింకేజి 100 శాతం సాధించలేదని, ఈ సంఘాలు 100 శాతం సాధించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. స్త్రీ నిధి లో తీసుకున్న రుణాలకు సంబంధించి రుణాల రికవరీ శాతం తక్కువగా వుందని, 2022-23 సంవత్సరంలో 45 శాతం మాత్రమే వుందని, రుణాల రికవరీ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్, ఏపీఎంలను ఆదేశించారు. మహిళల ఆర్థిక స్వావలంబనలో భాగంగా మహి ళలను పారిశ్రామి క వేత్తలుగా తీర్చిదిద్దేలా స్వయం సహాయక సంఘాల సభ్యులను ప్రతి మండలంలో 25 మంది వంతున గుర్తించాలని, ఈ ప్రక్రియ ఈ నెల 30 తేది నాటికి పూర్తీ చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ ఆసరా, చేయూత, జగనన్న తోడు వంటి సంక్షేమ కార్యక్రమాల ద్వారా ఆర్థిక తోడ్పాటు అందిస్తారన్నారు. క్షేత్ర స్థాయిలో అర్హత వున్న ప్రతి మహిళా లబ్ధిదారులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకునేలా అధికారులు కృషిచేయాలన్నారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు అర్హత వున్న ప్రతి ఒక్కరిని వై.ఎస్.ఆర్ భీమా పథకంలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ కు ఎస్.ఆర్. శంకరాన్ వీడియో కాన్ఫరెన్స్ నుండి డిఆర్డిఏ పీడీ సాంబ శివా రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు పాల్గొన్నారు.

విఎస్‌యూలో అభివృద్ధి శూన్యం: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విఎస్‌యూలో అభివృద్ధి శూన్యమని, సమస్యలను ప్రశ్నిస్తున్న విద్యార్థులపై ప్రొఫెసర్లతో వర్సిటీ అధికారులు టార్గెట్ చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ నాయకులు పేర్కొన్నారు. యూనివర్సిటీ లోని వసతి గృహాలలో ఇబ్బంది పడుతున్న విద్యార్థులసమస్యలు పరిష్కరించాలన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో యూనివర్సిటీని సందర్శించారు. ఆ సందర్భంగా అక్కడి విద్యార్థులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సందర్శనకు సంబంధించి రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లాకే తలమానికంగా ఉన్న విక్రమ సింహపురి యూనివర్సిటీ నేడు అక్రమ యూనివర్సిటీగా పేరుగాంచింది. నేడు యూనివర్సిటీలో అనేక సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రొఫెసర్స్,అసిస్టెంట్స్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయకుండా కాలాన్ని సాగిస్తున్నారు. యూనివర్సిటీలోని వసతిగృహాలలో అనేక సమస్యలు ఉన్నా విసీ సుందరవల్లి పట్టించుకోకపోవడం చాలా బాధాకర విషయం ఆయన తెలిపారు. విద్యార్థులు పడుతున్న సమస్యలపై విద్యార్థులు వెళ్లి సంబంధిత అధికారులతో చెబితే ఆ విద్యార్థులపై ఆ డిపార్ట్మెంటు ప్రొఫెసర్ల చేత టార్గెట్ చేయిస్తూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. విసిగారు బాధ్యతలు చేపట్టి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఒక్క అభివృద్ధి పని కూడా యూనివర్సిటీలో పూర్తి చేయలేదని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు యూనివర్సిటీల అభివృద్ధికీ నిధులు కేటా యించకుండా, విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని నెపంతో కొన్ని కోర్సులను మూసి వేస్తూ విద్యా వ్యవస్థను పూర్తిగా నాశనం చేస్తున్న ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి విద్యార్థులు రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నా రని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు చిన్న ఈ యూనివర్సిటీ నాయ కులు మహేష్ పాల్గొన్నారు.

అదుపుతప్పి వాహనం బోల్తా

- ఒకరు మృతి..ఐదుగురికి గాయలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని ఓబులాయపల్లి హైవే రోడ్డుపై సోమవారం అర్ధరాత్రి ఎక్స్‌యువి 700 నెంబరు గల వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న వారిలో ఒక రు మృతి చెందగా, ఐదు గురికి గాయాలయ్యాయని రాపూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసామని రాపూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు.. సోమవారం రాత్రి 12 గంటల ప్రాంతములో వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. ఈ సమా చారంతో సంఘటన స్థలానికి ఏఎస్ఐ వేంకటేశ్వ రావు సిబ్బందితో వెళ్లి చూడగా పామూరు కు చెందిన ఒకే కుటుంబ సభ్యులు పెళ్లి దుస్తుల కోసం కంచికి వెళ్లి తిరుగు ప్రయాణంలో ఓబులా పల్లి వద్ద కుక్క అడ్డం రావడం తో తప్పించ బోయి అదుపు తప్పి బోల్తా పడడంతో అందులో ప్రయాణి స్తున్న కొల్లూరు భూలక్ష్మి (40)మృతి చెందారు. పెళ్లి కూతురు కుందూరు రవళి(24)కి, డ్రైవర్ సునీల్ (కుటుంబ సభ్యుడు), సునీల్ కుమార్ (28)మిగత వారికి గాయాలు కావడంతో వారిని ప్రభుత్వ వైద్యశా లకి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రంగనాథ్ గౌడ్ తెలిపారు.

కౌలురైతు కార్డుకు దరఖాస్తు చేసుకోవాలి: డిటి

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలంలో కౌలుకు భూమిని సాగు చేస్తున్న రైతు లందరూ ఆయా సచివాలయాల పరిధిలోని గ్రామ రెవెన్యూ అధికారులవద్ద కౌలు రైతు కార్డుకు దరఖాస్తు చేసు కో వాలని మండల డిప్యూ టీ తహశీల్దార్ వెంకటేశ్వర్లు రైతులకు తెలిపారు. మంగళ వారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కౌలుకు భూమిని సాగు చేస్తున్న రైతులు వారి పాస్ ఫోటో ఆధార్ కార్డు సాగు చేస్తున్న భూమి వివరాలతో రెవెన్యూ అధికారి వద్ద నమోదు చేయించుకోవాలన్నారు. కౌలు రైతు కార్డు పొందిన రైతులకు ప్రభుత్వం అందించే అన్ని రాయితీలతో పాటు రైతు భరోసా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకురాలు విజయలక్ష్మి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కండి..

-అదాని కృష్ణపట్నం పోర్ట్ సీఈఓ జిజే రావు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రక్తదానం చేసి ప్రాణ దాతలు కావాలని అదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జిజె రావు పిలుపు నిచ్చారు. మంగళ వారం అదాని కృష్ణపట్నం పోర్టు ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సహకారంతో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి రక్తదాన శిబిరాన్ని సిఓఓ సంజయ్ కోత, అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు కార్మికు లు స్వచ్ఛందంగా రక్తదానం చేసి మరొకరు ప్రాణాలు దాతలుగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. రక్తం చాలా విలువైందన్నారు. ఆదాని కృష్ణపట్నం పోర్టు సామాజిక బాధ్యతలో భాగంగానే ప్రతి సంవత్సరం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తదానం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎంతోమంది రక్తం దొరకక ఇబ్బందులు పడుతున్న వారికి మనం రక్తదానం చేయడం వల్ల ప్రాణదతలుగా మిగులుతామన్నారు. ఆదాని కృష్ణపట్నం పోర్టు సామాజిక బాధ్యతల భాగంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్త దానం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి మరోక ప్రాణదానం చేయాలని ఈ సందర్భంగా ఆయన పోర్టు ఉద్యోగులు కార్మికు లకు పిలుపు నిచ్చారు. 154 మంది రక్తదానం చేశారు. వారిని ఈ సంద ర్భంగా సిఈఓ అభినందిం చారు. అనంతరం రక్తదా నం చేసిన దాతలకు సర్టిఫికెట్లను సీఈవో జీజేరావు అందించారు. ఈ కార్యక్రమంలో సిఓఓ సంజయ్ కొత్, గణేష్ శర్మ, కార్పొరేట్ అఫైర్స్ హెడ్ జి వేణుగోపాల్ ,మనీష్ దావే, వేణుగోపాల్ రెడ్డి , విజయ్ మజ్జి , సిహెచ్ శ్రీనివాస్, గంగా సతీష్, గుడివాడ శ్రీకాంత్, సెక్యూరిటీ డీజీఎం మనోహర్,జయలాల్, బాబు,రాజేష్ రంజన్, రామకృష్ణ, రెడ్ క్రాస్ ప్రతినిధులు మధుసూదన్ భాస్కర్ మస్తానయ్య సాయిరాం పోర్టులోని వివిధ విభాగాలు హెచ్వోడీలు ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

యోగాతో విద్యార్థులలో సృజనాత్మక శక్తి పెంపు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: యోగాతో విద్యార్థులలో సృజనాత్మక శక్తి పెరుగుతుందని నెల్లూరు వేదయ పాలెం బ్రహ్మ కుమారి ఇన్‌చార్జ్ బ్రహ్మకుమారి ప్రసన్న అన్నారు. మంగళ వారం ఫాదర్స్ డే ప్రత్యేక కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ఆరోగ్యంతో పాటు మానసిక ఒత్తిడినిని వారించేందుకు ఉపయోగ పడుతుం దన్నారు. ప్రశాంతత కల్పించే యోగాను చిన్నతనం నుంచి విద్యార్థులు నేర్చుకోవాలని ఆమె కోరారు. యోగాతో మన పూర్వికులు ఎక్కువ కాలం జీవించారన్నారు. యోగ నేర్పిం చేందు కు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. తల్లి కనినా తండ్రి బిడ్డను తన భుజాలపై మోస్తూ తనకంటే ఉన్నతుడు కావాలని ప్రతి తండ్రి కోరుకుంటాడని ఆమె అన్నారు. మనదేశంలో వసుదైక కుటుంబం నుండి ఒంటరి కుటుంబానికి రావడం వల్ల తల్లి దండ్రులని వృద్ధాశ్రమాలకు, అనాథా శ్రమాలకు పంపడం ఆవేదన కలిగిస్తోందన్నారు. తల్లిదండ్రులను గౌరవించే విధంగా చిన్నారుల్లో సంస్కారం పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన యోగ విన్యాసాలు అందరినీ ఆకర్షించాయి. తండ్రులను సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ మాస్టర్ శ్రీనివాసరావు, నెల్లూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జయప్రకాష్, ఆరవ రామ్మోహన రావు, బ్రహ్మకుమారి నిర్మల, వెంకటేశ్వర్‌రెడ్డి, భాస్కర్, వెంకటే శ్వర్లు, వెంకటరమణయ్య పాల్గొన్నారు.

మండల విద్యాశాఖ అధికారి 2గా మల్లికార్జున బాధ్యతలు స్వీకరణ



విశాలాంధ్ర -వలేటివారిపాలెం: వలేటి వారి పాలెం మండల విద్యాశాఖ అధికా రి 2 గా ఏ. మల్లికార్జున మంగళవారం బాధ్యతలు స్వీకరిం చారు. పిసిపల్లి మండల పెదఇర్లపాడు ప్రధా నో పాధ్యాయులుగా పని చేస్తు న్న ఏ. మల్లికార్జున 18 వతేదిన జరిగిన కౌన్సిలింగ్‌లో నియమితులై మండల విద్యాశాఖ అధికారి హోదాలో విధులలో చేరారు. యంఈఓ2 గా బాధ్యతలు స్వీకరించిన ఏ మల్లికార్జున మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుండి ప్రధానోపాధ్యాయులు గా తదుపరి మండల విద్యాశాఖ అధికారి 2 గా రావడం ఆనందంగా ఉందన్నారు. సకాలంలో ప్రతి పని పూర్తి చేయడం తన లక్ష్యం గా భావిస్తు న్నానని తెలిపారు. ప్రతి పాఠశాలను సంద ర్శించి విద్యా ప్రమా ణా లను నాణ్యతను పరిశీలించి ప్రభుత్వ కార్యక్రమాలు పాఠశాలల లో 100 శాతం అమలు అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. పిల్లలకు సేవ చేయడం గొప్ప వరంలా భావించి వచ్చిన ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకుంటా నని తెలిపారు. ఈ కార్యక్రమం లో భాగంగా మండల విద్యాశాఖ అధికారి1 కె రవికుమార్ కి తోడుగా ఉంటూ రాబోయే కార్యక్రమాలలో మండలాన్ని ప్రథమ స్థానంలో వచ్చేలా చూస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది మాధవ రావు, చంద్రశేఖర్, రాజేష్, శివరామయ్య, అరుణ, సుజాత, శ్రీలక్ష్మి తో పాటు పలు ఉపాధ్యాయ సంఘ బాధ్యులు పాల్గొని యంఈఓ 2 మల్లికార్జునను సాదరంగా ఆహ్వా నించారు.

రేషన్ ఎప్పుడు వస్తుందో ఎదురు చూడాల్సిన దుస్థితి: జనసేన



విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వైసీపీ ప్రభుత్వం రేషన్ షాపులు తీసేసి రేషన్ బండ్లు పెట్టినప్పటి నుంచి పేదలకు రేషన్ ఎప్పుడు వస్తుందా? అని ఎదురుచూపులు చూడాల్సిన దుస్థితి వచ్చిందని వాపోయిన పేదలతో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడారు. నెల్లూరు రూరల్ 30వ డివిజన్ వైయస్సార్ నగర్‌లో తాగునీరు మౌలిక సదుపాయాలు లేమితో ప్రజలు అల్లాడుతున్నారని ఫిర్యాదు అనంతరం అధికారులు స్పందించి దాదాపు 50 మంది శానిటరి వర్కర్లను పంపించి పనులు ప్రారంభించి ముందడుగు వేసినందుకు వారికి ముందుగా అభినందనలు తెలిపారు. ఇక్కడ పనిచేసినట్లు వాళ్లు సంతకం అడుగగా 50 మంది శానిటరీ శానిటరీ వర్కర్లతో తీరే సమస్య కాదని ప్రాంతమంతా చెత్తా చెదారంతో నిండిపోయిందని అధికారులు చొరవ తీసుకొని సైడ్ కాలువలు ఏర్పాట్లకు మంచినీటి వసతి కలపనకు రోడ్ల నిర్మాణం కు చొరవ తీసుకోవాలని కోరారు. అదే విషయాన్ని వారు రాసుకొచ్చిన పత్రం పై రాసి సంతకం పెట్టారు. అనంతరం స్థానిక స్థానికంగా ఉన్న ప్రజలను కలవగా అనేక సమస్యలు తెలిపారు. తాగునీరు అందుబాటులో లేకపోవడంలో ట్యాంకర్ల ద్వారా అందిస్తున్నా నీరు వారం రోజులకి, పది రోజులకు ఒకసారి మాత్రమే వస్తుందని తెలిపారు. మల్లయ్యగుంట ప్రాంతంలో అయితే నీటికి ట్యాంకర్ ను చూసి దాదాపు రెండు సంవత్సరాలు అవుతోందని తెలిపారు. వెంటనే స్థానిక కాంట్రాక్టర్ల ట్రాక్టర్లతో తోలుతున్న వాటర్ ట్యాంకర్ల వారికి ఫోన్ చేసి ఆ ప్రాంతానికి ప్రతి రోజు నీటి సరఫరా చేయాలని కోరగా ప్రభుత్వం నుంచి చేసిన పనులకి ఫండ్స్ సకాలంలో రాకపోయినా తాము సేవ కొన సాగి స్తున్నామని కచ్చితంగా ఆయా ప్రాంతాలకు ప్రతిరోజు నీరు అందేలా చర్యలు చేపడతామని తెలిపారు. స్థానికులు మాట్లాడుతూ రేషన్ షాపులు తీసేసి రేషన్ బండ్లు ఏర్పాటు చేసిన తర్వాత అవి ఎప్పుడు వస్తాయో అని ఎదురుచూపులు చూడవలసి వస్తోందన్నారు. ఇళ్ళ దగ్గరకు రావాల్సిన రేషన్ బండ్లు నాలుగు సందులు అవతల ఉంటాయని, అది కూడా సమాచారం ఉండదని, ఎప్పుడు వస్తాయా? అని ఎదురు చూడాల్సిన పరిస్థితి. ఒకవేళ తాము వెళ్లడం లేట్ అయితే బియ్యం అయిపోయిందని నెక్స్ మంత్ ఆ కోటా ఇక రాదని తెలిపారన్నారు. నిర్లక్ష్యానికి గురైన వైయస్సార్ నగర ప్రజలను, వారి ఇబ్బందులను ప్రభుత్వానికి తెలిసి సమస్య పరిష్కారానికి తోడుగా ఉంటామని హమీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,కార్యదర్శి ప్రశాంత్ గౌడ్,30వ డివిజన్ ఇంచార్జ్ కరీం,నగర కార్యదర్శి కృష్ణవేణి,రూరల్ నాయకులుశ్రీను, ఖలీల్, షాజహాన్, వర్షన్ పాల్గొన్నారు.

ఘనంగా ఏఐసిఎఫ్ వార్షికోత్సవం

విశాలాంధ్ర- నెల్లూరు సిటీ: ఏఐసిఎఫ్ (ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్) 27వ వార్షికోత్సవం నెల్లూరు లో చాలా ఘనంగా జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రేమరాజ్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టరు సురేంద్ర బాబు, ముఖ్య అతిథిగా పాల్గొని దళిత క్రైస్తవులకు ఎస్‌సి హోదా " కల్పించాలని పోరాటం చేస్తున్న ఏకైక సంస్థ ఏఐసిఎఫ్ అని, ఏఐసిఎఫ్ పోరాట ఫలం త్వరలో వస్తుందని ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షు లు స్వామి దాస్, ఏఐసిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టరు ఎలీషా, వెంకటనాద్, నెల్లూరు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ నాయ కులు డేవిడ్ దయాసాగర్, ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరే షన్ అధ్యక్షులు డాక్టరు రాజశేఖర్ దాసరి, జీసస్ సేవ్స్ టివి ఎండి బర్నబాస్మరియ, క్రైస్తవ నాయకులు, పాస్టర్లు పాల్గొ న్నారు.

విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర -ఉదయగిరి: మండలంలో కళాశాలలో పాఠశాలలు పున: ప్రారంభమై వారం రోజులు గడుస్తున్నా విద్యార్థులకు ఆర్టీసీ వారు బస్సు సౌకర్యం కల్పించలేదని ఎస్ఎఫ్ఐ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్లో విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల పాఠశాలలకు చేరుకోవాలంటే ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుందని వాపోయారు. ఆటో పరిమితిని మించి విద్యార్థులు ప్రయాణాలు సాగిస్తున్నారన్నారు. దీని కారణంగా పాఠశాలలకు విద్యార్థులు ఆలస్యంగా చేరుకుంటున్నారన్నారు. ఆర్టీసీ బస్సులను యధావిధిగా విద్యార్థుల కోసం నడపాలని డిపో మేనేజర్ ని ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. అదే విధంగా మరమ్మతులో ఉన్న కళాశాల పాఠశాలల భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వివి మధు, కేవీ కృష్ణ , విద్యార్థులు పాల్గొన్నారు.

ద్వారకా పై నిందలు అవాస్తవం

-ఆర్యవైశ్య సంఘం నాయకులు

విశాలాంధ్ర-నెల్లూరుసిటీ: ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ముక్కాల ద్వారకానాథ్ పై కొందరు మోపిన నిందలు అవాస్తవమని, ఆర్యవైశ్య అధ్యక్షులు పేర్ల సీతారామారావు, కార్యదర్శి బైసాని జ్యోతి ప్రసాద్ లు ఖండించారు. నవాపేట అన్నదానం సమాజంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ద్వారకానాథ్ ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించారని గుర్తు చేశారు. ప్రధానంగా ఒకరికి గుండె చికిత్స అవసరం కావడంతో, సమస్యను ఆయన దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి వైద్యం చేయించారని తెలిపారు. గతంలో కరోనా విజృంభిస్తున్న సమయంలో, ఆనందయ్య తయారు చేసిన మందును ఆర్యవైశ్యులందరికీ పంపిణీ చేశారని తెలిపారు. సమాజంలో అటువంటి సేవా దృక్పథం కలిగిన వ్యక్తి ఆయనని తెలిపారు. ప్రధానంగా నగరంలోని కన్యకా పరమేశ్వరి దేవస్థాన నిర్మాణానికి, అన్నదాన సమాజానికి ఆయన చేసిన కృషి మరు వలేనిదన్నారు. అటువంటి మంచి వ్యక్తి పై, కన్యకా పరమేశ్వరి దేవస్థానం డబ్బును తిన్నారని కొందరు ఆర్యవైశ్యులు ఆరోపించడం అవాస్తవమని పేర్కొన్నారు. దేవ స్థానం నగదు ప్రతి రూపాయికి లెక్కలు ఉన్నాయని తెలిపారు. గతంలో ఈ అవాస్తవాల ఆరోపణల పై ఆయన ప్రమాణం చేసిన సంఘటన ఉందని తెలిపారు. రాతపూర్వకంగా ప్రతి రూపాయికి లెక్కలు ఉన్నాయని తెలిపారు. ఎవరో కొందరు ఆయనపై అవాస్తవ మైన ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. ఈ సమావేశంలో కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ సుంకు మనోహర్, వాణిజ్య మండలి అధ్యక్షులు శ్రీరామ్ సురేష్, అన్నదాన సమాజ వైభవ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జనహిత వాత్సల్య చిన్నారుల వృద్ధుల ఆశ్రమం లో పదో తరగతి, ఇంటర్మీడియట్, ఇంజనీరింగ్ ఇతర పారామెడికల్ కోర్సుల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు 4 సంవత్సరాలుగా సూళ్లూరుపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ అధికారి ఎ. బాలకృష్ణా రెడ్డి ప్రోత్సాహక బహు మతిగా ప్రతి విద్యార్థికి వెయ్యి రూపాయలు అందిస్తున్నారు. మంగళవారం 10 మంది విద్యార్థులకు 10 వేలురూపాయలు అందించారు. అత్యధిక మార్కులు సాధించిన ఇద్దరికీ 2వేలు రూపాయలు వంతున, ఆరుగురు విద్యార్థులకు వెయ్యి రూపాయలు వంతున రిటైర్డ్ టెక్నికల్ ఆఫీసర్ విశ్వనాథం పది వేలు రూపాయలు అందించారు. రిటైర్డ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆర్ ఇందిర ముగ్గురు విద్యార్థులకు 3వేలు రూపా యలు, మామిడి పండ్లు అందించారు. మానవసేవయే మాధవసేవ టీం నిర్వాహకులు ఎ. పరిమళ వారి పాప విద్యార్థులకు రోజువారి తినేందుకు స్నాక్స్ అందించారు. ప్రముఖ సంస్థల్లో సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా సేవలందిస్తున్న బాల కృష్ణారెడ్డి కూతురు, అల్లుడు డి సుకుమార్ రెడ్డి - వినీత విద్యా పరంగా ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశంపై కౌన్సెలింగ్, గైడెన్స్ ఇవ్వడం తో పాటు, విద్య - ఉద్యోగాల్లో తమ వంతు తోడ్పాటు అందిస్తామని తెలిపారు. రిటైర్డ్ సబ్ ఇన్‌స్పెక్టర్ జి పుల్లారెడ్డి, సబ్ ట్రెజరీ అధికారి వి. రమణా రావు విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందించారు. తల్లిదండ్రులులేని విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పాటును అందిస్తున్న ఎ. బాలకృష్ణారెడ్డి, ఆర్. విశ్వనాథం, ఆర్. ఇందిరమ్మ, జి పుల్లారెడ్డిని ఉద్యోగ సంఘ నాయకులు చేజర్ల సుధాకర్ రావు, జనహిత వాత్సల్య ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.వి సాంబశివరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో సేవా టీం నిర్వాహకులు కోలా రవి, కల్పం రమేష్,కప్పా. నారాయణ, హరి బాబు ముత్యాల శ్రీనివాసులు, అరుణ రాణి, సునీత, కల్పం శ్రీనివాసులు హెడ్మాస్టర్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి..

విశాలాంధ్ర-వెంకటాచలం: వెంకటాచలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ విక్రమ సింహపురి యూనివర్సిటీ రిజిస్ట్రారు రామచంద్ర రెడ్డి కి వినతి పత్రం ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అందించారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి పగిడిపోగు కిరణ్ కిషోర్ మాట్లాడుతూ వెంకటాచలం, మనుబోలు మండలాలకు సంబంధించి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు డిగ్రీలో చేరాలనే కాకుండా మనుబోలు, వెంకటాచలం మండలాల మారుమూల గ్రామాల నుంచి డిగ్రీ చదివే విద్యార్థులు నెల్లూరుకు వెళ్లి చదువుకోవాలన్నా విద్యార్థులకు కష్టతరమేనని, అందువల్ల చాలా మంది విద్యార్థులు డిగ్రీలో చేరలేకపోతు న్నార న్నారు. కనీసం సెమిస్టర్ పరీక్షలు రాయాలన్నా నెల్లూరు వెళ్లి రాయా ల్సిందేనని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మండలానికి రెండు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు నిర్ణయించిందని, అయితే దాంతో పాటుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు కూడా నిర్మిస్తే రెండు మండలాలలో వున్న విద్యార్థులకు మేలు కలుగుతుందన్నారు. జగనన్న విద్యా దీవెన విద్యార్థులకు పడుతున్నప్పటికీ జిల్లా లో కొన్ని ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు మాత్రం విద్యను దుకాణాల్లో సరుకుల్లా కేజీల ప్రకారం అక్షరా లను వ్యాపారం చేసుకుంటూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని అలాంటి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో కూడా ఈ సమస్యల పై యూనివర్సిటీ అధికా రులకు దృష్టికి తీసుకవెళ్లామని కానీ ఎవరూ స్పందించలేదని వెంటనే వి.ఎస్.యు యూనివర్సిటీ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి వెంటనే తెలిపి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ విద్యార్థి సంఘం సంగం మండల కార్యదర్శి పవన్, నెల్లూరు రూరల్ అధ్యక్షుడు సుకుమార్, ఆత్మకూరు మండల కార్యదర్శి బాలాజీ, వెంకటాచలం మండల అధ్యక్షుడు రత్నం రాజు పాల్గొన్నారు.

వైసిపి నాయకుడి ఆగడాలు ఆపాలి: టిడిపి

విశాలాంధ్ర-ముత్తుకూరు: మండలంలోని దువ్వూరు వారి పాలెంకు చెందిన వైసిపి నాయకుడు దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి ఆగడాలు ఎక్కువయ్యాయని అధికారులు వెంటనే అతని ఆగడాలను ఆపాలని దమ్మా యిపాలెం టిడిపి నాయకులు పడాల సర్వారెడ్డి డిమాండ్ చేశారు. వల్లూరు పంచాయతీ రావిపాడు సమీపంలో జగనన్న సమగ్ర భూ సర్వే కార్యక్రమం కింద సర్వే చేసి వేసిన సర్వే రాయిని తన భూమిలో అక్రమంగా వేశారని ఆ రాయిని అధికార పార్టీ నాయకుడు పెరికి వేశారన్నారు. రామాపురం వద్ద రోడ్లు భవనాల శాఖకు చెందిన రోడ్డు వేసేటప్పుడు అక్కడ 40 ఎకరాల సాగు భూములకు నిరందించే తూము నిర్మించి వేయాల్సి ఉన్నా అలా వేయకుండా తూమును పూడ్చి వేయించారని అందువల్ల ఆయకట్టుకు నీరు అందక అక్కడ రైతులు పంటలు వేసుకోవడం లేదన్నారు. పలుమార్లు రైతులు వెళ్లి ఆయన్ని అడిగినా ' చూద్దాం, చేద్దాం' అంటూ కాలయాపన చేస్తున్నాడని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. చుట్టుగుంట వద్ద శ్మశానానికి స్థలం ఏర్పాటు చేసే క్రమంలో రోడ్డు పక్కన సాగునీటి కాలువ ఏర్పాటు చేయాల్సి ఉన్న చేయకపోవడంతో శ్మశానం అవతల ఉన్న భూములకు సాగునీరు అందక బీడు భూములుగా మారాయన్నారు. ఆ శ్మశానానికి స్థలం ఏర్పాటు చేసింది కూడా చంద్రశేఖర్ రెడ్డి అని ఆవేదన వ్యక్తం చేశారు. దమ్మాయిపాలెం హైస్కూలుకు గతంలో తమ కుటుంబీకులు ఐదు ఎకరాల భూమిని ఉచితంగా ఇచ్చారన్నారు. ఆ భూములకు చుట్టూ ప్రహరీ నిర్మించారని తెలిపారు. ప్రహరీ గోడ పక్కనే తమకు చెందిన 90 సెంట్లు భూమి ఉందని, దాన్ని కూడా హైస్కూలుకు అప్పగించేందుకు చంద్రశేఖర్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారని ఈ విషయంపై గతంలో స్థానిక తహశీల్దారుకు వినతి పత్రం అందించారు. ఇప్పటికైనా దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి తన ఆగడా లను ఆపకపోతే ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని ఆయన హెచ్చరించారు. మత్స్యకారేతర పార్టీకి టిడిపికి చెందిన వారికి (గ్రామంలో ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు దువ్వూరు వెంకటేశ్వర రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఇంగిలాల కోటేశ్వరరెడ్డి, నెల్లపూడి నరసయ్య, మన్నేపల్లి నారాయణ, నెల పూడి రామయ్య, చాట్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.